Eeshwarude Lyrics

Song by Kaala Bhairava | Bimbisara | Telugu

భువిపై ఎవడు కనివిని ఎరుగని
అద్భుతమే జరిగెనే
భువిపై ఎవడు కనివిని ఎరుగని
అద్భుతమే జరిగెనే

దివిలోసైతం కథగా రాని
విధిలీలే వెలిగెనే

నీకు నువ్వే దేమడన్న
భావనంత గతమున కథే
నిన్ను మించే రక్కసులుండే
నిన్ను ముంచే లోకం ఇదే

ఏ కాలమోవినిరిందిలే
నీ పొగరు తలకు తగిన వలయమే

ఈశ్వరుడే ఈశ్వరుడే
చేసినాడు కొత్త గారడే
సాక్ష్యమిదే సాక్ష్యమిదే
బిక్షువయ్యే బింబిసారుడే

ఈశ్వరుడే ఈశ్వరుడే
చేసినాడు కొత్త గారడే
సాక్ష్యమిదే సాక్ష్యమిదే
బిక్షువయ్యే బింబిసారుడే

రాజభోగపు లాలస బ్రతుకే
మట్టి వాసన రుచి చూసినదే ఆ ఆ
రాజభోగపు లాలస బ్రతుకే
మట్టి వాసన రుచి చూసినదే

రక్త దాహం మరిగిన మనసే
గుక్క నీళ్లకు పడి వేచినదే

ఏది ధర్మం ఏదీ న్యాయం
తేల్చువాడొకడున్నాడులే
లెక్క తీసి శిక్ష రాసే
కర్మఫలమే ఒకటుందిలే

ఏ జన్మలోఓ ఓ ఓ ఓ
ఏ జన్మలోనీ పాపమో
ఆ జన్మలోనో పాప ఫలితమే

ఈశ్వరుడే ఈశ్వరుడే
చేసినాడు కొత్త గారడే
సాక్ష్యమిదే సాక్ష్యమిదే
బిక్షువయ్యే బింబిసారుడే

నరకమిచ్చిన నరకుడి వధతో
దీప పండుగ మొదలయ్యినదే
నరకమిచ్చిన నరకుడి వధతో
దీప పండుగ మొదలయ్యినదే

నీతి మరచిన రావణ కథతో
కొత్త చరితే చిగురించినదే
రాక్షసుడివో రక్షకుడివో
అంతుతేలని ప్రశ్నవి నువ్వే

వెలుగు పంచే కిరణమల్లె
ఎదుగుతావో తెలియని కలే

ఏ క్షణం ఓ ఓ ఓ ఓ
ఏ క్షణం ఏ వైపుగా
అడుగేయనుందో నీ ప్రయాణమే

ఈశ్వరుడే ఈశ్వరుడే
చేసినాడు కొత్త గారడే
సాక్ష్యమిదే సాక్ష్యమిదే
బిక్షువయ్యే బింబిసారుడే

ఈశ్వరుడే ఈశ్వరుడే
చేసినాడు కొత్త గారడే
సాక్ష్యమిదే సాక్ష్యమిదే
బిక్షువయ్యే బింబిసారుడే